No. of Printed Pages : **7**

# 4702

Register Number | | | | | | | |

## Language — Part I — TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 90

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి నీలం లేదా నలుపు రంగు సిరా మాత్రమే ఉపయోగించండి. చిత్ర పటాలకు పెన్సిల్ ఉపయోగించండి.

**గమనిక :** జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

### భాగం - I / PART - I

క్రింది ప్రశ్నలన్నింటికి సరియైన సమాధానములిమ్ము. **14x1=14**

Answer all the questions.

**1.** "తెలుగు తల్లి" పాఠ్యభాగ రచయిత :

(అ) ఆచార్య గంధం అప్పారావు (ఆ) శ్రీశ్రీ

(ఇ) కాళోజీ (ఈ) దాశరథి

**2.** తిక్కన "నిర్వచనోత్తర రామాయణాన్ని" ఎవరికి అంకిత మిచ్చెను ?

(అ) రామ చంద్రుడు (ఆ) రాజరాజ నరేంద్రుడు

(ఇ) శ్రీకృష్ణ దేవరాయలు (ఈ) మనుమ సిద్ధి

**3.** బమ్మెర పోతన తల్లి పేరు :

(అ) అన్నమ్మ (ఆ) లక్కమాంబ (ఇ) నరసమ్మ (ఈ) భీమాంబ

[ Turn over

**4.** సాహితీ సమరాంగణ సార్వభౌముడు :

(అ) నంది తిమ్మన (ఆ) తెనాలి రామకృష్ణుడు

(ఇ) శ్రీనాథుడు (ఈ) శ్రీకృష్ణ దేవరాయలు

**5.** "హరిణం" అర్థం :

(అ) పులి (ఆ) కాకి (ఇ) జింక (ఈ) నక్క

**6.** కందుకూరి వీరేశలింగం గారి బిరుదు :

(అ) సూరి (ఆ) గద్య తిక్కన (ఇ) ఆదికవి (ఈ) కవి బ్రహ్మ

**7.** ఆదిభట్ల నారాయణదాసు ఎన్ని సంవత్సరాలు జీవించారు ?

(అ) 60 (ఆ) 70 (ఇ) 50 (ఈ) 80

**8.** జాతీయాలు – ప్రయోగాలు పాఠ్యభాగ రచయిత :

(అ) నారాయణ మూర్తి (ఆ) దుగ్గిరాల బలరామ మూర్తి

(ఇ) వేమూరి (ఈ) బూదరాజు రాధాకృష్ణ

**9.** పురుషోత్తముడు సంధి :

(అ) ఇకార సంధి (ఆ) గుణ సంధి

(ఇ) త్రికసంధి (ఈ) సవర్ణ దీర్ఘ సంధి

**10.** నీ కొడుకు – ఏ సమాసము ?

(అ) షష్ఠీ (ఆ) ద్విగు (ఇ) రూపక (ఈ) ద్వంద్వం

**11.** స,భ,ర,న,మ,య,వ ఏ వృత్త గణాలు ?

(అ) ఉత్పలమాల (ఆ) శార్ధూలము (ఇ) మత్తేభము (ఈ) చంపకమాల

**12.** పుత్తడి బొమ్మ పూర్ణమ్మ – ఏ అలంకారము ?

(అ) శ్లేష (ఆ) ఉపమ (ఇ) యమకం (ఈ) రూపకము

**13.** సరైన దాన్ని గుర్తించండి.

(అ) మిత్రలాభం – తిక్కన సోమయాజి

(ఆ) చైతన్య – డా.వై.వి.యస్.యస్.యన్. మూర్తి

(ఇ) తెలుగు తల్లి – శంకరం బాడి సుందరాచారి

(ఈ) వివేకం – ఆదికవి నన్నయ

**14.** చైతన్య తండ్రి పేరు :

(అ) సుందరం (ఆ) రాజు (ఇ) మూర్తి (ఈ) పాండురంగ

**భాగం – II / PART - II**

**విభాగం – 1 / SECTION - 1**

క్రిందివానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. **3x2=6**

Answer **any three** from the following questions.

**15.** తెలుగు తల్లి పాఠ్యభాగం ఆధారంగా తిక్కన, వేమనలను గురించి రాయండి.

**16.** అంబరీషుని భక్తితత్త్వాన్ని తెలపండి.

**17.** చిరకారి అనగానేమి ?

**18.** కీ.శే. దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు చాటువు గురించి ఏమని నిర్వచించారు ?

**విభాగం – 2 / SECTION - 2**

క్రిందివానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x2=4**

Answer **any two** from the following questions.

**19.** కందుకూరి వీరేశలింగం గురించి సంక్షిప్తంగా రాయండి.

**20.** జింకతో నక్క ఏమని పలికెను ?

**21.** 'బెల్లంకొట్టిన రాయి' అన్న జాతీయాన్ని ఎలాంటి వారిని ఉద్దేశించి వాడుతారు ?

## విభాగం – 3 / SECTION - 3

క్రిందివానిలో **ఏవేని ఏడింటికి** సరియైన జవాబులు రాయండి. **7x2=14**

Answer **any seven** from the following questions.

**22.** సంధి పేరు తెలపండి.

(అ) కవీంద్రుడు (ఆ) రాముడతడు

**23.** సమాసము పేరు రాయండి.

(అ) దివ్యబాణం (ఆ) నకులసహదేవులు

**24.** తెలుగులోకి అనువదించండి.

(అ) గవర్నమెంట్ (ఆ) గోల్డ్

**25.** వాచకమును రాయండి.

(అ) వాణి (ఆ) కలము

**26.** పురుషాలు రాయండి.

(అ) నేను (ఆ) మీరు

**27.** వచనాలు తెలపండి.

(అ) ఆవు (ఆ) చెట్లు

**28.** విభక్తులు రాయండి.

(అ) షష్ఠీ విభక్తి (ఆ) చతుర్థీ విభక్తి

**29.** క్రమ పద్ధతిలో రాయండి.

(అ) కురిసినట్లు వాన దున్నపోతుపై

(ఆ) సేవయే మానవ సేవ మాధవ

**30.** అక్షర దోషాలను సవరించి రాయండి.

(అ) విద్య వలన సరం సమకూరుతుంది.

(ఆ) అభాసం కూసు విద్య.

## భాగం – III / PART - III

### విభాగం – 1 / SECTION - 1

క్రిందివానిలో **ఏవేని రెండింటికి** జవాబులిమ్ము. **2x4=8**

Answer **any two** from the following questions.

**31.** తండ్రి మాటను ఎందుకు జవదాటరాదో తెలపండి ?

**32.** దుర్వాస మహర్షికి అంబరీషుడు చేసిన అతిథి సత్కారాన్ని తెలపండి.

**33.** శ్రీనాథుడు చమత్కారంగా చెప్పిన చాటు పద్యాన్ని వివరించండి.

**34.** లంకాపట్టణం హనుమంతుడికి ఏ విధంగా కనిపించింది ?

### విభాగం – 2 / SECTION - 2

క్రిందివానిలో **ఏవేని రెండింటికి** జవాబులిమ్ము. **2x4=8**

Answer **any two** from the following questions.

**35.** వీరేశలింగం పంతులు – స్త్రీవిద్యావశ్యకతను వివరించండి.

**36.** హరికథల ప్రాచీనత పేర్కొనండి.

**37.** జింక వలలో ఎలా చిక్కుకున్నది ?

**38.** శ్రీరాముల హరిజనోద్ధరణ పోరాటం తెలపండి.

## విభాగం - 3 / SECTION - 3

క్రిందివానిలో **ఏవేని మూడింటికి** సరియైన జవాబులిమ్ము. **3x4=12**

Answer **any three** from the following questions.

**39.** అతిశయోక్తి అలంకారం.

**40.** 'సురలం దోలుటయో సురాధిపతులన్ స్రుక్కించుటో సిద్ధలం' – గణవిభజన చేసి, ఛందస్సు లక్షణాలు తెల్పండి.

**41.** ఆంధ్రీకరించండి.

(a) Face is the index of the mind

(b) Every tide has its ebb

(c) Honour the old teach the young

(d) Prevention is better than cure

**42.** 'గ్రంథాలయాన్ని' – గురించి మీ మాటల్లో రాయండి.

**43.** క్రింది భాగమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

పూర్వం వృషపర్వుడనే రాక్షసరాజు ఉండేవాడు. శుక్రాచార్యుడు రాక్షసుల గురువు. ఆయన అన్ని విధాల రాక్షసులకు నీతిని, ఉపాయాలను బోధిస్తూ సంతోషం కలుగజేసేవాడు. దేవదానవ యుద్ధంలో మృతులైన రాక్షసులను తన మృత సంజీవనీ విద్య చేత బతికించేవాడు. అందువల్ల దేవతలు రాక్షసులను జయించలేక ఎలాగయినా శుక్రుని వద్ద నుండి మృత సంజీవనీ విద్యను నేర్చుకొని తిరిగి రాగల సమర్థుడెవ్వరని ఆలోచించి బృహస్పతి కుమారుడైన కచుని వద్దకు వెళ్ళి ఈ విధంగా అన్నారు. యుద్ధంలో రాక్షసులు చనిపోయినా మృత సంజీవనీ విద్య ద్వారా చావకుండా ఉన్నారు.

(అ) రాక్షసుల గురువు ఎవరు ?

(ఆ) దేవతలు మృత సంజీవనీ విద్యను నేర్చుకోమని ఎవరిని అడిగెను ?

(ఇ) కచుడు ఎవరి కుమారుడు ?

(ఈ) ఏ విద్య వలన రాక్షసులు యుద్ధంలో చావకుండా ఉన్నారు ?

## భాగం – IV / PART - IV

క్రింది ప్రశ్నలకు **రెండు** పుటలకు మించకుండా జవాబులిమ్ము. **3x6=18**

Answer the following questions (not exceeding **two** pages).

**44.** (a) "ధర్మాధర్మ విచక్షణతో ఆలోచించి కార్యాన్ని నిర్వహించాలి" వివరించండి.

**లేదా**

(b) రచయిత మాటల్లో 'తెలుగు తల్లి' పాఠ్యభాగాన్ని వివరించండి.

**45.** (a) "దుర్జన సాంగత్యము వలన ఎటువంటి అనర్థాలు కలుగుతాయో" తెలిపే మిత్రలాభ కథను.

**లేదా**

(b) హరికథా గానం పాఠ్యభాగ సారాంశము.

**46.** (a) సుందరం తన మిత్రునికి రాసిన లేఖలోని సారాంశమేమి ?

**లేదా**

(b) చిరుతొండనంబి గుణశీలాలను తెలిపి, వ్రతదీక్ష గురించి రాయండి.

## భాగం – V / PART - V

**47.** (అ) క్రింది పద్యాన్ని పాదభంగము లేకుండా రాయండి. **4+2=6**

వాసన లేని పువ్వు ............... సింగ ధీమణీ.

(ఆ) క్రింది పద్యపాద ఖాళీలను పూరించండి.

అవనిసురుడు గుడువ నతిపవిత్రంబైన

.......................................

దపసి నెగులు మాన్ప దానెంత వాడను

.......................................

- o O o -